ప్రజాశక్తి

ఆదివారం 28 మే 2023



సమస్యలపై వివోఎల వినతి

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:వివోఏలకు జారీ చేసిన కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని శనివారం అరకువేలి వెలుగు కార్యాలయంలో ఏపీఎం అప్పయమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జె.భగత్‌రామ్ మాట్లాడుతూ, జారీ చేసిన కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. రూ.10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి నెల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏ సభ్యులు రాజ్ కుమార్, మధు, ఆనంద్, రత్నమని, జమున, సభ్యులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న వివోఎలు

కనీస సదుపాయాలేవీ..!

-ఉపాధి పని ప్రదేశాల్లో టెంట్లు, పనిముట్లు, మెడికల్ కిట్లు కరువు

-ఏజెన్సీలో ఎక్కువగా ట్రెంచ్ తవ్వకాల పనులే..



ప్రజాశక్తి -పాడేరు:అల్లూరి జిల్లాలోని పాడేరు ఏజెన్సీ 11 మండలాల్లో జరుగుతున్న (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ఉపాధి హామీ పథకం పనుల్లో కనీస సదుపాయాలు కానరావడం లేదు. ప్రస్తుతం పాడేరు ఏజెన్సీ వ్యాప్తంగా ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పాడేరు, అరకు నియోజక వర్గాల్లోని 11 మండలాల్లో 1, 42, 393 జాబ్ కార్డుదారులకు 2023 సంవత్సరానికి నూరు రోజుల చొప్పున వివిధ ఉపాధి పనులు కల్పించారు. ప్రతి పంచాయతీలోనూ ఉపాధి పనులు సాగుతున్నాయి. ఈ పథకం కింద ఎంపిక చేస్తున్న పనుల్లో ఎక్కువగా ట్రెంచి తవ్వకాల పనులే కల్పిస్తుండటంపై పలుచోట్ల గిరిజనులు చాలా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం పొడుగునా తమ గ్రామంలో ఒకే రకమైన పని కల్పిస్తుండడంపై జెడవాల్లో పంచాయతీ లాడ పుట్టు గ్రామంలో ఉపాధి లబ్ధిదారులు బోధ మోహనరావు, ఉల్లి నాగేశ్వరరావు, మజ్జి నారాయణ, బోధ కృష్ణారావు, అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్వతాలపై ఆడవారితో కలిసి మీటర్ లోతు 5 మీటర్ల వెడల్పున రోజు ఈ ట్రెంచ్ తవ్వకాల పనులే చేస్తుండడం వల్ల తాము తరచు జ్వరాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. పనిచేసే చోట నీడ కరువవుతుందని ఎండలోనే ఈ తవ్వకాల పనులు నిర్వహిస్తున్నామని మెడికల్ కిట్లు, పనిముట్లు, టెంట్లు అందుబాటులో లేవని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఉదయం ఉపాధి పనులు చేసే వేళలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని లబ్ధిదారులు పేర్కొన్నారు. పాడేరు ఏజెన్సీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కొరత మూలంగా ఉపాధి పనుల కల్పనలో గిరిజన లబ్ధిదారుల అవసరాలకు తగ్గట్లుగా ప్రాధాన్యత పనులు కల్పనల్లో అంతరాయం కలుగుతుంది. అలాగే ఆర్ఓఎఫ్ పట్టాలు ఉన్న ఉపాధి పథకం జాబ్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు అదనంగా 50 రోజులు పని దినాలు కల్పించాలి. ప్రస్తుతం చాలామంది ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న జాబ్ కార్డ్ దారులకు ఈ పని దినాలు లభించడం లేదు. ఎక్కువగా ట్రెంచ్ తవ్వకాల పనులే ఉంటున్నాయని, వ్యవసాయ అవసరాలకు తగ్గట్టుగా పనులు కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు. ప్రస్తుతం తాము చేసే ఉపాధి పనులతో కూలి సొమ్ము దక్కుతుంది. పర్వతాలపై ట్రెంచి తవ్వకాల వల్ల ప్రయోజనం చేకూరడంలేదని చెబుతున్నారు. ఉపాధి పనులు చేసేందుకు పనిముట్లు సమకూర్చు కోవడానికి కూడా తాము సమస్యను ఎదుర్కొంటున్నామని గిరిజన లబ్ధిదారులు చెబుతున్నారు. పారా, గుణపం, పదును పెట్టించుకోవడానికి చాలా డబ్బు ఖర్చవు తోందని తెలిపారు.

కాఫీ తోటల్లో రాతికట్లు పని కల్పించాలి

తాము ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా పొందిన అటవీ భూముల్లో సాగు చేస్తున్న కాఫీ తోటల్లో ఉపాధి పథకం ద్వారా రాతి కట్లు పనులు కల్పించాలని గిరిజన రైతులు బోధ నారాయణ అధికారులను కోరుతున్నారు. కాఫీ తోటల్లో ఈ రాతి కోటల పనులతో పశువుల బెడద లేకుండా కాఫీ తోటలకు రక్షణ కలుగుతుందని అలాగే అగ్ని ప్రమాదాలు కూడా తొలగుతాయని చెప్పారు. ప్రతి ఏటా ఉపాధి పనుల్లో మార్పులు చేయాలని, వ్యవసాయానికి అవసరపడే భూమి చదును పనులు, పంట కాలువల మరమ్మతు పనులు కూడా కల్పించాలని కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి...

ఏజెన్సీలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న లబ్ధిదారులకు సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సభ్యులు ఎల్.సుందర్రావు కోరారు. పనిచేసే చోట తాగునీరు నీడ సౌకర్యం కల్పించాలని, గునపం, పారా తదితర వాడిక డబ్బులు చెల్లించాలని, జాబ్ కార్డుదారులందరినీ గుర్తించి అదనంగా 50 రోజులు పని దినాలు కల్పించాలని, మందుల కిట్లు పంపిణీ చేయాలన్నారు. మేట్లకు సెల్ఫోన్, పారితోషకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పనులు చేస్తున్న గిరిజన కూలీలు



మాట్లాడుతున్న సర్వే డిపార్టుమెంట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ కుమారి

భూముల రీ సర్వే వేగవంతం

- రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ కుమారి

ప్రజాశక్తి - రంపచోడవరం

ఏజెన్సీలోని భూ హక్కు, భూ రక్ష ప్రోగ్రాం ద్వారా భూముల రీ సర్వేను వేగవంతం చేయాలని సర్వే రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పి.కెజెయ కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఏడు మండలాలకు సంబంధించిన మండల సర్వేయర్లు, సచివాలయ సర్వేయర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూముల రికార్డులను పక్కాగా పరిశీలించి రైతులకు నష్టం లేకుండా సర్వే చేయాలని కోరారు. టార్గెట్ ప్రకారం సర్వే చేయాలన్నారు. రీ సర్వే చేయడానికి ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే ప్రారంభించిన నాటి నుండి వంద రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాల పరిధిలో సర్వే చేసే సమయంలో మండల సర్వేయర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సర్వే చేసే సమయంలో ఏమైనా సమస్యలుంటే సంబంధిత అధికారులను సంప్రదించి వెంటనే పరిష్కరించుకోవాలని కోరారు. సర్వేకు సంబంధించిన మిషన్లు ఏమైనా పనిచేయని ఎడల వెంటనే పైఅధికారులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో సర్వే డిపార్టుమెంట్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్‌విఎస్ఎన్.కుమార్. జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి వై.మోహనరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్‌స్పెక్టర్లు రవిశంకర్, రాజశేఖర్, నాగభూషణం, మండల సర్వేయర్లు, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతు బజార్ పరిశీలన

ప్రజాశక్తి-పాడేరు టౌన్: స్థానిక రైతు బజారును వినియోగంలోకి తీసుకురావాలని ఇన్చార్జి సబ్ కలెక్టర్, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ ఆదేశించారు. అంబేద్కర్ కూడలిలో ఉన్న రైతు బజారును, రహదారుల భవనాల శాఖ నివాస సముదాయంలో ఉన్న ఖాళీ స్థలాన్ని రెవెన్యూ అధికారులు, ఎంపిడిఒ, సచివాలయం సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. చిరు వ్యాపారులకు మార్కెట్ సదుపాయాలు కల్పించడానికి అనుకూలతలు పరిశీలించి నివేదించాలని సూచించారు. స్థానికంగా మార్కెట్ ఏర్పాటు చేయడానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు తాహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, ఎంపిడిఒ, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిఒ అభిషేక్

ఆదివాసీలపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-పాడేరు: ఆదివాసీ ప్రజల పట్ల నిర్లక్ష్యం తగదని రెండు గ్రామాల ప్రజలకు రేషన్ అందలేదని ఫిర్యాదు పై చింతపల్లి తహసీల్దార్ తక్షణమే స్పందించాలని నిర్లక్ష్య ధోరణి విడనాడాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని కుడుముసారీ తూరూబొంగుల గ్రామంలోని రేషన్ లబ్ధిదారులు రెండు నెలల ఫ్రీ రేషన్ బియ్యం సంబంధిత యం డి యు సరఫరా చేయకుండా అమ్మేసుకున్నారని, స్వచ్ఛందంగా ఆయా గ్రామస్తులే గిరిజన సంఘానికి ఆశ్రయిస్తే గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి ఎమ్మార్వో ఆఫీసులో ధర్నా నిర్వహించామన్నారు. తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేయగా విచారణ చేస్తానని హామి ఇచ్చారన్నారు. దీనిపై చింతపల్లి తహసిల్దార్ ఎంక్వయిరీ చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేశారో సమాధానం చెప్పాలన్నారు. పేద గిరిజనులంటే చిన్న చూపు ఎందుకని ప్రశ్నిం చారు. అవినీతి జరగకుండా చూడవలసిన అధికారులు నిర్లక్ష్యం చేస్తే కిందిస్థాయి వారి తీరు ఇలాగే ఉంటుందని, దీంతో ప్రజలు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన సంఘం నాయకులు రేషన్ లబ్ధిదారులను బలవంతంగా ఎమ్మార్వో ఆఫీస్ కి ధర్నాకు పిలిచినట్టు, వారి డిమాండ్స్ అవాస్తమైనట్టు ఒక వార్త పత్రిక ద్వారా ప్రకటన ఇవ్వడం సరికాదన్నారు.

మూలకు చేరిన 108 అంబులెన్స్

ప్రజాశక్తి-డుంబ్రిగూడ:మండలంలోని వ్యాదిగ్రస్తులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు గాను గతంలో ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్‌లను రిపేర్ చేయకపోవడంతో ప్రస్తుతం అవి నిరుపయోగంగా మూలన పడి ఉన్నాయి. వాటిని బయటకు తరలించి రిపేర్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తుండటంతో ప్రస్తుతం అవి మూలనపడి పూర్తిగా శిధిలవస్తలో చేరుతున్నాయి. లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన వాహనాలను సకాలంలో మరమత్తు చేయకపోవడంతో పూర్తిగా వృధా అవుతున్నాయని స్థానికులు అంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మరమ్మతుకు గురైె వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని గిరిజనులు కోరారు.




శిథిలావస్థకు చేరిన 108 అంబులెన్స్

పోలీసుల ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- రంపచోడవరం

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శనివారం రంపచోడవరం పోలీసు స్టేషన్ ఎదురుగా పోలీసులు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ ఈ వేసవి కాలం ముగిసే వరకు మజ్జిగ పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. రోడ్డున వెళ్ళే ప్రయాణికులకు మజ్జిక ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎస్ఐ మోహన్‌కుమార్ తదితరులు

రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

- గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నయ్య పడాల్

ప్రజాశక్తి-పాడేరు:చింతపల్లి మండలంలో ఎర్నాపల్లి నుంచి తప్పలమామిడి 3 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు అడ్డుపడటం సరి కాదని రోడ్డు నిర్మాణానికి వెంటనే అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్ తో కలిసి గొందిపాకల పంచాయతీ వంట్లమామిడి, మెట్ట వీధి, ఎర్ర బొమ్మలు పంచాయితీ ఎర్నాపల్లి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధిత గ్రామాల గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామాలతో పాటు తాటి బంధ, తోటమామిడి, దంపుల గుంట, గ్రామాల గిరిజనులు చింతపల్లి రావాలనుకుంటే చుట్టూ.. ఎర్రవరం సమగిరి కొందిపాకలు మీద రావాల్సి ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ఎర్నాపల్లి గ్రామస్తులు గ్రామ సచివాలయానికి ఎర్ర బొమ్మలు రావాల్సి వస్తే చుట్టూ.. చిత్రాలగొప్పు మెయిన్ రోడ్ నుంచి పెద్ద గడ్డ మీదుగా 20 కిలోమీటర్లు తిరిగి రావలసి వస్తుందని, అదే ఎర్నాపల్లి నుంచి తప్పల మామిడి మీదుగా ఎర్ర బొమ్మలు గ్రామ సచివాలయానికి చేరుకోవటానికి మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా తొమ్మిది లక్షల మంజూరైందని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు రోడ్డు పనులను అడ్డంగించడంతో ఆగిపోయిందని, దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. డిఆర్ డిపోల ద్వారా ఇస్తున్న బియ్యం సరిగ్గా ఇవ్వలేదని ఆందోళన చెందుతున్నారన్నారు. ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వెంకటేష్, రాజు, రమేష్, మంగరాజు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతిపై అవగాహన

ప్రజాశక్తి- హుకుంపేట:ఆదివాసి గిరిజనుల కట్టుబొట్టు సాంప్రదాయాలపై లయ సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన కల్పించారు. మండలంలోని తాడిగిరి పంచాయతీ ఉక్కుర్బ గ్రామంలో సుమారు 200 మందితో గిరిజనులతో సంస్కతి సాంప్రదాయాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం లయ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, గిరిజన సంస్కతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో కళ్ళకు కట్టినట్టు డెమో రూపంలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గిరిజన సంస్కతి సాంప్రదాయాలు మర్చి పోతు న్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చక్కని వాతావరణంతో కూడిన మన్యం వాసులు కనువిందుగా సాంప్రదాయ దుస్తులతో కనిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, లయ సంస్థ ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న లయ ప్రతినిధి

అంధకారంలో గ్రామాలు

ప్రజాశక్తి-జి.మాడుగుల:మండలంలో గడుతురు పంచాయతీ గుర్రాలగుమ్మి, పిల్లగోడు, పెద్ద గెడ్డ, బందులపనుకు గ్రామాల్లో విద్యుత్ సదుపాయం లేక గిరిజనులు అంధకారంలో మగ్గుతున్నారు. ఈ నాలుగు గ్రామాలకు గతంలో సోలార్ విద్యుత్తును నిర్మించి విద్యుత్‌ను అందించారు. సోలార్ విద్యుత్తు మరమత్తులకు గురి కావడంతో ఆయా గ్రామాల్లో అంధకారం నెలకొంది. అటవీ ప్రాంతం కావడంతో జంతువుల, విష సర్పాల ముప్పు పొంచి ఉందని, విద్యుత్ సదుపాయం కల్పించాలని పంచాయతీ సర్పంచ్ కొండపల్లి అప్పలమ్మ కోరారు.

అపరిశుభ్రతకు అడ్డాగా ఆర్టీసీ బస్టాండ్

- దుర్గంధభరితంగా మరుగుదొడ్లు
- చీకటిపడితే అంతటా అంధకారమే!
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, నేతలు



బాటిళ్లతో నిండిన మరుగుదొడ్డి

ప్రజాశక్తి -చింతూరు

డివిజన్ కేంద్రమైన చింతూరు ఆర్‌టిసి బస్‌స్టాండ్ అపరిశుభ్రత, అసౌకర్యాలకు నెలవుగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ ఇలా నాలుగు రాష్ట్రాల ప్రయాణికులు, బస్సులు వచ్చిపోయే ఈ బస్‌స్టాండ్ అసౌకర్యాలతో కూనరిల్లుతూ, ప్రజలను నానా అవస్థలకు గురిచేస్తోంది. చింతూరులోని ఆర్‌టిసి బస్‌స్టాండ్‌లో నిత్యం అనేక సమస్యలు నెలకొని దుర్గంధభరితంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాలివి.

చింతూరులోని ఆర్‌టిసి బస్‌స్టాండ్ అసౌకర్యాలు, అపరిశుభ్రతతో దీనావస్థలో కొట్టుమిట్టాడుతోంది. ఆర్‌టిసి బస్‌స్టాండ్‌లో లైట్లు లేకపోవడంతో చీకటి పడగానే అంధకారం నెలకొంటోంది. చీకటి పడితే ఆర్‌టిసి బస్‌స్టాండ్ ఎక్కడుందో తెలియక, ప్రయాణికులు వెతుక్కునే పరిస్థితి ఉందంటే ఇక్కడి దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయో స్పష్టమౌతోంది. ఆర్‌టిసి బస్‌స్టాండ్‌కు కనీసం బోర్డు కూడా లేదంటే ఎంత నిర్లక్ష్యంగా ఉందో తెలుస్తోందిఒ. నిర్వహణా లోపంతో మరుగుదొడ్లు పూర్తిగా దుర్గంధభరితమై, పాడైపోయి శిథిలావస్థకు చేరినాయి. బస్‌స్టాండ్‌లోకి అడుగుపెట్టగానే ముక్కుపుటాలను అదరగొట్టే దుర్వాసన ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తోంది. మూత్రశాల లేకపోవడంతో పురుషులు బస్‌స్టాండ్ అవరణలో దొరికిన చోట పనికానిచ్చేస్తుండగా, మహిళా ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండు వేసవిలో ప్రయాణికులకు తాగేందుకు బస్‌స్టాండ్‌లో సరైన మంచినీటి కూడా లేదు. ఉన్న కుళాయి వద్ద నాచు పేరుకుపోయి అసహ్యంగా కనిపిస్తున్నాయి.

చీకటి పడితే బస్‌స్టాండ్‌లో అంధకారం నెలకొనడంతో అసాంఘిక కార్యక్రలాపాలకు నెలవుగా మారుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. బస్‌స్టాండ్ బల్లలపై భిక్షగాళ్లు, మతిస్థిమితంలేని వాళ్లు ఆక్రమించేస్తుండడంతో రాత్రి ప్రయాణించిన మహిళా ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బస్సుల వేళలను సూచించే బోర్డు కూడా లేదు. దీంతో ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారం వస్తుందో, ఎక్కడ ఆగుతుంతో తెలియని అయోమయస్థితిలో ప్రయాణికులు కొట్టుమిట్టాడుతున్నారు. కనీసం బస్సురూటు సమయాలను కూడా తెలియజేసే సమాచార వ్యవస్థ కరువైంది. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌టిసి అధికారులు చొరవ తీసుకొని, బస్‌కాంప్లెక్స్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.



అపరిశుభ్రంగా ఉన్న బాత్ రూమ్

ధర లేక మామిడి రైతు దిగాలు

ప్రజాశక్తి -సీలేరు

ఆంధ్ర ఒడిశా సరిహద్దుల్లోని జీకే.వీధి మండలం మంగంపాడులో మామిడికాయలు ఈ ఏడాది ఆశాజనకంగా పండాయి. అయితే ధర లేక గిరిజన రైతులు నిరాశకు గురవుతున్నారు. మామిడి కాయ దశలో ఉన్నప్పుడు అకాల వర్షాలతో పాటు వడగల్లు పడంతో మామిడి పండ్లపై తీవ్ర ప్రభావం చూపింది. మామిడికాయపై మచ్చల ఏర్పడి కాయలోపల పురుగు పోటుకు గురైంది. వీటిని అధిగమించి చేతికొచ్చిన పంటకు ధర లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ప్రభుత్వం మామిడి కొనుగోలు చేసేందుకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారు.

చౌకగా మామిడి పండ్లు విక్రయాలు

సీలేరు బాలాజీ లాడ్జి ఓనర్ నక్క జ్ఞానేశ్వర్రావు చుట్టుపక్కల ప్రాంతాల్లో సహజసిద్ధంగా పండిన మామిడికాయలు కొనుగోలు చేసి విక్రయాలు చేస్తున్నారు. మూడు కిలోలు బంగినపల్లి మామిడి పండ్లు కేవలం రూ.100కే విక్రయిస్తున్నట్లు వాట్సాప్‌లో ప్రచారం నిర్వహించడంతో కొనుగోలుదారులు ఎగబడుతున్నారు. మైదాన ప్రాంతంలో డిజన్ బంగినపల్లి మామిడి పండ్లు రూ.200 నుంచి రూ.300 వరకు ధర పలుకుతుంది. ఇక్కడ తక్కువ ధరకే వచ్చిన మామిడి పండ్లు కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు.



బాలాజీ లాడ్జిలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న మామిడి కాయలు

నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించండి

ప్రజాశక్తి -సీలేరు

జికె.వీధి మండలం సీలేరులో నైట్ హాల్ట్ బస్సు సర్వీసును తక్షణమే పునరుద్ధరించాలని స్థానిక ఎంపిటిసి పిల్ల సాంబమూర్తి డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు విశాఖపట్నం సీలేరు వచ్చే నైట్ హార్డ్ బస్ సర్వీస్ పునరుద్ధరణ కాలేదన్నారు. రాత్రి సమయాల్లో విశాఖపట్నం, మధురవాడ డిపోకు చెందిన రెండు బస్సు సర్వీసులను నడుపుతున్నప్పటికీ సరిపోవడం లేదని, నైట్ ప్రయాణం రద్దీగా ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ప్రయాణికులు విశాఖపట్నం వెళ్లాలంటే సీలేరు నుంచి ఉదయం 5 గంటలకు బస్సు సర్వీస్ లేక సీలేరు పరిసర ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వాపోయారు. గతంలో సీలేరు నైట్ హార్డ్ సర్వీసు వల్ల ప్రయాణికులకు ఎంతో అనువుగా ఉండేదని, దానిని ఆర్టీసీ అధికారులు అర్ధంతరంగా రద్దు చేయడం పట్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి సీలేరుకు నైట్ హార్ట్ సర్వీస్సును పునరుద్ధరించాలని కోరారు.

గ్రంథాలయంలో కథల పోటీలు

ప్రజాశక్తి -దుంబ్రిగూడ:స్థానిక శాఖ గ్రంథాలయంలో సమ్మర్‌క్యాంప్ కార్యక్రమంలో భాగంగా శనివారం చిన్నారులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 30 మంది పాల్గొని వివిధ రకాల కథల పుస్తకాలను చదివి పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కే.సుబ్బారావు, చిన్నారులు పాల్గొన్నారు.

47వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 47వ వార్డు పరిధి సంజీవయ్య కాలనీ-1 ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి శనివారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు, సుకుమార్, గార కృప, రాఘవులు, గురువోజీ, డిల్లీ ఈశ్వరరావు, అనిత, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, కె.చిన్న, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వైసిపి సమన్వయకర్త కెకె.రాజు కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలి, కార్పొరేటర్లు కె.అనీల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతిశ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, కె.కామేశ్వరి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కెవిఎన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మహిళా విభాగం జోనల్ ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి, వార్డు అధ్యక్షులు నీలి రవి, గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, కెపి.రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు జివి.రమణి, పోతు సత్యనారాయణ, వెంగళరావు, బులుసు జగదీశ్, మురళీకృష్ణారెడ్డి, కేశవ్, గురువోజి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తరలించాలంటూ నిరసన

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు పరిధి చిన ముసిడివాడలోని మద్యం షాపును వేరే ప్రాంతానికి తరలించాలంటూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విన్నకోట రాము ఆధ్వర్యాన శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విన్నకోట రాము మాట్లాడుతూ, మెయిన్ రోడ్డులో మద్యం దుకాణం ఉండటంతో ఉడా కాలనీ, గాంధీనగర్, అయ్యప్పనగర్ తదరితర సుమారు 10 కాలనీలకు వెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇక్కడ మందుబాబులు మహిళలపై అసభ్య పదజాలం వాడుతున్నారని ఆరోపించారు. రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయన్నారు. దీన్ని తరలించకపోతే రానున్న రోజుల్లో ఆయా కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎక్సైజ్ విభాగం ఫిర్యాదుతో ఎస్ఐ కిరణ్ అక్కడికి చేరుకొని పరిస్థితిని గమనించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి నాగభూషణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వనాథరెడ్డి సంస్మరణ సభ

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ పౌర గ్రంథాలయంలో అరసం విశాఖ శాఖ ఆధ్వర్యాన ప్రఖ్యాత కథారచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి సంస్మరణ సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ, ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి తన జీవితకాలమంతా అరసం రాష్ట్ర కార్యవర్గానికి సేవలందించారని కొనియాడారు. పదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి అరసం అభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. మాజీ యుపిఎస్‌సి సభ్యులు కెఎస్.చలం మాట్లాడుతూ, కేతు విశ్వనాథరెడ్డి తెలుగు కథకు ధర్మరాజు వంటివారన్నారు. ఆయన రాసిన కథలు తెలుగు కథా సాహిత్యంలో అగ్రస్థానంలో ఉంటాయని అభివర్ణించారు. కోడవటిగంటి కుటుంబరావు సాహిత్యం మొత్తం వివిధ భాగాలుగా విభజించి ఆయన ప్రచురింపజేయడం గొప్ప సాహిత్య కృషిగా భావించాలని డాక్టర్ డివి.సూర్యారావు పేర్కొన్నారు. విశ్వనాథరెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు సంపాదించి పెట్టిన కథల సంపుటిని తాను మళయాలంలోనికి అనువదించానని చెబుతూ ఆ పుస్తకాన్ని సభలో ప్రదర్శించారు.

గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్‌పి తుహిన్ సిన్హా



మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి- పెదబయలు:మండలంలో మారుమూల గిన్నెల కోట పంచాయతీ మావోయిస్టు అడ్డా ప్రాంతం లో శనివారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యటించారు. పోలీసు డిపార్ట్మెంట్ నిధులతో నిర్మించిన అమృత జలదార మంచినిటి కొళాయిలను ప్రారంభించి నీటిని విడుదల చేశారు. మహిళాలకు సుమారు 300 స్టీల్ బిందెలను పంపిణి చేశారు. అనంతరం గిన్నెల కోట సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా ఆదివాసుల బతుకుల్లో వెలుగు చూడలేక పోవడానికి కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయన్నారు. మీ అందరి సహకారంతో ఇంజరి పంచాయతీ వరకు తారు రోడ్డు కనిపిస్తుందన్నారు. దీంతో, రవాణా సదుపాయాలు మెరుగుపడే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామం అభివృద్ధి జరగాలంటే విద్య, వైద్యం కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇకపై అభివృద్ధి మీ చేతుల్లో ఉందన్నారు. కొంతమంది విద్యావంతులైన యువకులు లిఖిత పూర్వకంగా అనేక సమస్యలు తమకు తెలిపారని, ఒక్కొక్కటిగా పరిస్కారం చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పలాలు నేరుగా ప్రజలకు చేరాలంటే రహదారి ప్రధానమన్నారు. ప్రతి కుటుంబానికి సిల్వర్ ఓక్, కాపీ మొక్కలు పంపిణి జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామన్నారు. నిషేధిత గంజాయి పంటలు వేయనందులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఇంటిలో పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని కోరారు.


గిన్నెలకోట సర్పంచ్ అర్జీ మేరకు మంచినీరు, సిసి ర్యాంప్, కాజ్ వే, డ్రైనేజి వంటి సమస్యలు పరిష్కరించుటకు ఉన్నతాధికారులతో మాట్లాడి సత్వరంగా పరిస్కారం చేస్తామన్నారు. సచివాలయం, మినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం త్వరలో మంజూరవుతాయన్నారు.ఆశ్రమ వసతి గృహం మంజూరుకు ప్రభుత్వానికి నివేదించి పరిస్కారం చూపుతామన్నారు. సెల్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. గ్రామంలో పరిచయం లేని వ్యక్తులు వస్తే తమకు తెలియజేయాలన్నారు.

గిరిజనుడు రాంబాబు మాట్లాడుతూ, వాణిజ్య పంటలైన పసుపు, పిప్పళ్లకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరగా జిసిసి అధికారులతో మాట్లాడతా మన్నారు. ఇనుపతీగెలు గ్రామంలో ఉటగెడ్డలే ఆధారమన్నారు. మావోయిస్టు భావాలను విడనాడాలని గంజాయి సాగు చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ధీరాజ్, సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్ఐలు పులి మనోజ్ కుమార్, రవీంద్ర పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకులు సరఫరా చేయండి

19 కెజిబివిలకు టెండరు ఖరారు
జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: కెజిబివి పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. శనివారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లాలోని 19 కెజిబివి పాఠశాలలకు నిత్యావసర సరుకుల సరఫరాకు బెండర్ల ద్వారా ధరలను నిర్ణయించారు. జంబ్లింగ్ విధానంలో టెండరు ప్రక్రియలో పాల్గొన్న ఏజెన్సీలకు పాఠశాలలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 12 నాటికి నిత్యావసర సరుకులు, కూర గాయలు, గుడ్లు, పాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. అవినీతికి తావు లేకుండా. బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. మూడు నెలలకు మాత్రమే టెండరు ఖరారు చేసామని పేర్కొన్నారు. మూడు నెలల అనంతరం మార్కెట్ ధరలను పరిశీలించి తిరిగి టెండరు నిర్వహిస్తామన్నారు. సరుకుల పంపిణీ పారదర్శకంగా ఉండాలని, నాణ్యమైన సరుకులు పంపిణీ చేస్తే రెండవ సారి అవకాశం కల్పిస్తామని అన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రెండు రోజుల్లో కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు బిల్లులు. సమర్పించాలని అందుబాటులో ఉన్న నిధులను పరిశీలించి. వేగంగా బిల్లులు చెల్లిస్తామన్నారు. మిరియాలను స్థానిక రైతుల నుండి కిలో రూ.525 లకు కొనుగోలు చేసి సరఫరా చేస్తే ఆ మేరకు బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. కాఫీ, మిరియాలు సాగు చేస్తున్న గిరిజన రైతులను ప్రోత్సహించి గిట్టుబాటు ధరలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇఒ సలీం భాషా, పౌర సరఫరాల శాఖ డిఎం బి.గణేష్,



మాట్లాడుతున్న కలెక్టర్

విశాఖపట్నం సూపర్ బజారు లిమిటెడ్, పివి ఆర్ ట్రేడర్స్, క్లాసిక్ ఎంటర్ ప్రైజెస్, డీసీఎంఎస్, వినాయక ఎంటర్ ప్రైజెస్, ఎన్‌సిసి ఎఫ్ వైజాగ్ తదితర ఏజన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు

నేటి నుంచి ఉత్సవాలు

ప్రజాశక్తి - పెదబయలు :మండల కేంద్రంలో ఈనెల 28 నుండి మూడు రోజులపాటు నిర్వహించే మోదకొండమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాత జడ్పీ అతిథి గృహం నుండి కస్తూరిబా బాలికల పాఠశాల వరకు కనుల విందు చేసే విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. మార్కెట్ స్థలములో జాయింట్ వీల్, ప్రతి రోజు నాలుగు ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సామూకాటుతో విద్యార్థి మృతి

ప్రజాశక్తి అరకులోయ రూరల్:డుంబ్రిగుడ మండలం రంగిలిసింగి పంచాయతీ కింజెరి వాకపల్లి గ్రామనికి పాంగి దొయితరి(14)అనే విద్యార్థి పాముకాటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఇంట్లో పడుకుని ఉండగా పాము కాటేందని దీంతో వెంటనే హుటాహుటిన అరకు ఏరియా ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు. సరైన వైద్యం అందక చనిపోయినట్లు తల్లి పాంగి బొయితే, తండ్రి అర్జున్ తెలిపారు. పాంగి దొయితరి హుకుంపేట మండలంలోని గవర్నమెంట్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. బాదిత కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని భాషా వాలంటరీ సంఘం జిల్లా అధ్యక్షురాలు పాంగి కుమారి, సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేశారు.

రిటైర్డ్ టీచర్ మృతి

ప్రజాశక్తి -అనంతగిరి:మండలంలోని లుంగపర్తి పంచాయతీ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు దూరు మచ్చన్న దొర శనివారం మృతి చెందారు. మచ్చన దొర మృతి పట్ల యుటిఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శి పుడిగి. దేముడు, మండల నాయకులు ఎస్ .రాంబాబు, వి.రాజు సంతాపం తెలిపారు. బౌతికాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -గాజువాక : జీవీఎంసీ 65వ వార్డు పరిధి బాపూజీ కాలనీ శ్మశాన వాటికలో సుమారు రూ.18.62 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడుతో కలిసి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సహకారంతో గాజువాకను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ దశల వారీగా చేస్తున్నామని తెలిపారు. కొండవాలు ప్రాంతాలతో ముడిపడి ఉన్న వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇ ఎమ్ఆర్ఎస్ అప్పారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ గోపాలరావు, సూర్యారావు, వైసిపి నాయకులు పెద్దింటి మంగునాయుడు, మద్దాల అప్పారావు, గండి అప్పలరాజు, బాబ్జి, గిరి తదితరులు పాల్గొన్నారు.

పార్కులను సందర్శించిన జియ్యాని శ్రీధర్

ప్రజాశక్తి -కరాస: జివిఎంసి 52వ వార్డు పరిధి శాంతినగర్, పాత కరాస తదితర ప్రాంతాల్లో ఉన్న 13 పార్కులను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ శనివారం సందర్శించారు. పార్కుల అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కులలో మొక్కలతో సుందరీకరణ పనులపై నీటి సరఫరా విభాగ అధికారులకు పలు సూచనలు చేశారు. వీలైనంత తొందరలో పార్కులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు.

నేడు అంబేద్కర్ జయంతి వేడుకలు

- 132 కిలోల కేట్ చేయనున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-పెందుర్తి : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు అంబేద్కర్ సేవా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. దుంబారి రామారావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొని 132 కిలోల కేకును కట్ చేస్తారని తెలిపారు. అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి ఎంపీ భీసెట్టి వెంకట సత్యవతి, వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు పాల్గొంటారని పేర్కొన్నారు.

అనధికార నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి జోన్ త్రీ పరిధి 22వ వార్డులో అనధికారికంగా నిర్మించిన అంతస్తును తొలగించినట్లు పట్టణ ప్రణాళికాధికారి అనిత తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపై వేయకుండా నిర్మాణదారులు తగిన జాగ్రత్తలు వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు ప్రదీప్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి - సీతమ్మధార : సిపిఎం అక్కయ్యపాలెం జోన్ నాయకులు ప్రదీప్ కుమార్ తల్లి మండలి బాపనమ్మ శనివారం కన్నుమూశారు. ఆమె పార్థివ దేహాన్ని ఆంధ్ర మెడికల్ కాలేజీకి విద్యార్థుల పరిశోధనార్థం అప్పగించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, కృష్ణారావు, మధు, నాయినిబాబు, రమణ, సుబ్బారావు, అన్నపూర్ణ, ప్రదీప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



లంకపాకల వద్ద నిలిచిపోయిన డొంకరాయి - పాడేరు బస్సు

అటవీ ప్రాంతంలో నిలిచిపోయిన బస్సు

ప్రజాశక్తి - సీలేరు : జీకే వీధి మండలం డొంకరాయి వయా సీలేరు, గూడెం, చింతపల్లి మీదగా పాడేరు వెళ్లే బస్సు మరమ్మతుల గురై లంకపాకల వద్ద శనివారం ఉదయం 6 గంటలకు దట్టమైన అడవి ప్రాంతంలో నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురయ్యారు. ముందుగా సప్పర్ల ఘాట్ రోడ్డుకు వచ్చే సరికి బస్సు కింద భాగం నుంచి పెద్ద శబ్దం రావడంతో డ్రైవర్ గమనించి బస్సును నిలిపివేశారు. డ్రైవరు బస్సు కింద భాగం పరిశీలించగా కట్లు విరిగిపోయినట్లు గుర్తించారు. అక్కడి నుంచి నెమ్మదిగా జీకే వీధి వెళ్లేందుకు డ్రైవర్ ప్రయత్నించారు. మరికొన్ని కిలోమీటర్లు జీకే వీధి చేరుకోవలసి ఉండగా లంకపాకల వద్దకు వచ్చేసరికి బస్సు కట్లు విరిగిపోయి అర్ధాంతరంగా నిలిచిపోయింది. వెంటనే డ్రైవర్ కండక్టర్ జీకే వీధి చేరుకొని పాడేరు డిపో ఆర్టీసీ ఉన్నత అధికారులకు సమాచారం అందించారు. వారి ఆదేశాల మేరకు పాడేరు నుంచి గూడెం వచ్చే బస్ సర్వీసులో ప్రయాణికుల్ని ఎక్కించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కాలం చెల్లిన బస్సులు అటవీ ప్రాంతంలో నడపడం వల్ల అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోయారు. పాడేరు డిపోకు చెందిన డొంకరాయి బస్సు అనేకసార్లు మరమ్మతులకు గురైనా ఆర్టీసీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేలకు జెడ్‌పి నిధులు

- 'ప్రజాశక్తి' కథనంపై జెడ్‌పి ఛైర్‌పర్సన్ సుభద్ర

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి



జిల్లా పరిషత్ నిధులను జెడ్‌పిటిసిలతో పాటు గ్రామీణ ప్రాంత ఎమ్మెల్యేలకూ కేటాయిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జె.సుభద్ర 'ప్రజాశక్తి'కి తెలిపారు. 2021-22లో జెడ్‌పిటిసిలకు రూ.15 లక్షలు చొప్పున నిధులు కేటాయించగా, గ్రామీణ ప్రాంత ఎమ్మెల్యేలకు రూ.50.90 లక్షలు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. 'జెడ్‌పి నిధులపై కోల్డ్‌వార్' శీర్షికన 'ప్రజాశక్తి' టాబ్లాయిడ్ మొదటిపేజీలో శనివారం వచ్చిన కథనంపై ఆమె స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలకు కూడా జెడ్‌పి నిధులను రెండేళ్ల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. 2022-23లో జెడ్‌పి 15వ ఆర్థిక సంఘం నిధుల్లో జెడ్‌పిటిసి, ఎమ్మెల్యేలకు రూ.13 లక్షలు చొప్పున ఇచ్చినట్లు వివరించారు. సాధారణ నిధుల్లో జెడ్‌పిటిసిలకు అదనంగా మరో రూ.13 లక్షలు చొప్పున అభివృద్ధి పనుల కోసం కేటాయించామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులపై ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇచ్చిన పనుల ప్రతిపాదనలకు జెడ్‌పి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఉండటంతో జెడ్‌పి సమావేశానికి హాజరుకాలేకపోయారని తెలిపారు.

ఆరోగ్య, రక్తదాన శిబిరాలకు స్పందన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి ఆధ్వర్యంలో డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో శనివారం ఉదయం నిర్వహించిన ఆరోగ్య, రక్తదాన శిబిరాలకు విశేష స్పందన లభించింది. డివిజనల్ రైల్వే ఆసుపత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జ్యోతి సమక్షంలో శిబిరాల నిర్వహణ సాగింది. ముఖ్య అతిథిగా అనుప్ సత్పతి హాజరయ్యారు. 50 యూనిట్ల రక్తాన్ని రైల్వే ఉద్యోగులు దానం చేశారు.

రెజ్లర్ల పోరాటంపై స్పందించరేం ?

లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీని అరెస్టు చేయండి
కేంద్రాన్ని అంతర్జాతీయ క్రీడాకారిణి పూజారి శైలజ సహా పలువురు డిమాండ్
అల్లూరి విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం
జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆవాజ్, కెవిపిఎస్ నిరసన

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై నేటికీ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంపై విశాఖలోని పలు క్రీడా, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ఢిల్లీ నడిబొడ్డున న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్లకు మద్దతు తెలుపుతూ శనివారమూ విశాఖ నగరంలో పలు కార్యక్రమాలు జరిగాయి.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రమాప్రభ, పాల్గొన్న పూజారి శైలజ తదితరులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని, న్యాయపరమైన దర్యాప్తు నిర్వహించి అరెస్టు చేయాలని శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సామాజిక కార్యకర్త డాక్టర్ కొరెడ్ల రమాప్రభ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహిళా రెజ్లర్లు నిర్వహిస్తున్న పోరాటానికి ఈ సమావేశం మద్దతు తెలిపింది. ఈ సమావేశంలో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఒలింపిక్స్‌లో రెండుసార్లు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి, కామన్వెల్త్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన పూజారి శైలజ, చెస్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దండు నాగేశ్వరరావు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.రాజారావు, ఫుట్‌బాల్ కోచ్ నరేష్, కరాటే సెల్ఫ్ డిఫెన్స్ కోచ్ కె.ఇజ్రాయిల్, వైజాగ్ అడ్వెంచర్ అండ్ వాటర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రెహమాన్, ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ జెవి.లక్ష్మి, కిక్ బాక్సింగ్ ఛాంపియన్ భవాని, ఎల్‌ఐసి వర్కింగ్ ఉమెన్ రాష్ట్ర కన్వీనర్ జి.సూర్యప్రభ, ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, లిటిల్ ఏంజిల్స్ స్కూల్ టీచర్ ఎస్‌వి.జగదాంబ, వర్కింగ్ ఉమెన్ జిల్లా కన్వీనర్ ఎం.కామేశ్వరి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సత్యనారాయణ, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డివైఎస్‌వై.శర్మ, ఎపి బాలల సంఘం కన్వీనర్ రమాప్రభ, విజ్ఞాన కేంద్రం బాధ్యులు జిఎస్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. లైంగిక వేధింపులకు ఒడిగట్టిన బ్రిజ్ భూషణ్ సింగ్‌కు దన్నుగా ప్రభుత్వం నిలవడంపై మండిపడ్డారు. మహిళా రెజ్లర్లు సుప్రీంకోర్టుకు పోతే తప్ప ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని తెలిపారు. దీక్షా శిబిరానికి కరెంటు, వాటర్ బంద్ చేయడం శోచనీయమన్నారు. పోలీసులే బాధితులపై భౌతికంగా దాడి చేయడం అన్యాయమన్నారు. రెజ్లర్ల పోరాటానికి అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోందని అన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం స్పృహలోకి వచ్చి రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరారు. మహిళా రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా త్వరలో సంఘీభావ కార్యక్రమం చేపడతామని, మహిళా రక్షణ కోరుకునే వారంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆవాజ్, కెవిపిఎస్ ఆధ్వర్యాన..

బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై నేటికీ చర్యలు తీసుకోకపోవడాన్ని ఖండిస్తూ శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆవాజ్, కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.రాజు, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎమ్‌డి అష్రాఫ్ మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీని జైలులో పెట్టాలన్నారు. బిజెపి ప్రభుత్వం ఒకపక్క భేటీ బచావో.. భేటీ పడావో అని నినాదం ఇస్తూ.. మరొకపక్క మహిళా క్రీడాకారిణులకు రక్షణ కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో ఉందని తెలిపారు.

మోడీ హయాంలో మహిళలకు, దళిత, గిరిజనులకు, మైనార్టీలకు రక్షణ కరువైందని అన్నారు. ముఠా కార్మికుల సంఘం నాయకులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 28న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు సంజయ్, హరి, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.నూకరాజు, ఎం.ఈశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నర్సింగరావు, అయ్యప్ప, నాగమణి, మౌనిక, మాధవి, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వంపై పోరాటమే శరణ్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సమస్యలు పరిష్కరించని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటమే శరణ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారావు అన్నారు. శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో సిఎం జగన్ మాట తప్పారన్నారు. ఉద్యోగుల జిపిఎఫ్ సొమ్మును దొంగిలించారని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై నోరు విప్పకపోవడం బాధాకరమన్నారు. జిపిఎఫ్ ఖాతాలో సొమ్ము జమ చేయాలని, డిఎలను వెంటనే విడుదల చేయాలని, ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని తమ సంఘం ఆధ్వర్యాన చేపట్టిన దశలవారీ ఆందోళన అక్టోబర్ 31 వరకూ కొనసాగుతుందన్నారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే ఉధృత పోరాటానికి సిద్ధమవుతామని, నవంబర్ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు.

నేటి నుంచి ప్రజాశక్తిలో పాఠ్య పుస్తకాల విక్రయం

ప్రజాశక్తి - విశాఖపట్నం : విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం, అనకాపల్లి, అల్లూరి (పాడేరు, అరకు) జిల్లాలలో 1 నుంచి పదో తరగతి వరకూగల పాఠ్యపుస్తకాలను ప్రజాశక్తి, విశాలాంధ్ర సంస్థలు అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఆదివారం నుంచే విక్రయాలు ప్రారంభంకానున్నట్లు ప్రజాశక్తి బుక్ హౌస్ మేనేజర్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి పుస్తకాలు ఈ నెల 28 నుంచి ప్రజాశక్తి ఆటోనగర్ కార్యాలయంలో హోల్‌సేల్ డీలర్లకు, సోమవారం నుంచి అల్లూరి విజ్ఞాన కేంద్రంలోగల ప్రజాశక్తి బుక్ హౌస్‌లో రిటైల్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పై జిల్లాలలో బుక్స్ కావాల్సిన వారు 9490099061/133 నెంబర్లను సంప్రదించి ఆర్డరు పెట్టాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

30న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ క్యాబ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 30న ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీరాములు తెలిపారు. శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో డ్రైవర్లు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రాజారత్నం, సిఐటియు జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు సహా పలు డిమాండ్లతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో యూనియన్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్, కమిటీ సభ్యులు శరత్, శివ, మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు పాల్గొన్నారు.

పాఠ్యాంశాల తొలగింపు దారుణం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశంలో విద్యను కాషాయీకరిస్తూ చరిత్ర, శాస్త్రీయ పాఠాలను మోడీ ప్రభుత్వం తొలగించడం దారుణమని పిడిఎస్ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ అన్నారు. సంఘం ప్రచురించిన 'స్టూడెంట్' ప్రత్యేక సంచికను శనివారం మద్దిలపాలెం సమీపంలోని జన శిక్షణ సంస్థాన్‌లో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, జిల్లా అధ్యక్షులు పి.విశ్వనాథ్, జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ సివి.రామరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. శనివారం ఉదయం విశాఖలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. టిడిపి హయాంలో ప్రజలకు ఎంతటి నష్టం జరిగిందో వివరించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపి కాలుష్య నియంత్రణ మండలి జెసిఇ పి.ప్రసాదరావు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఉదయం ఆయన తమ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పౌర గ్రంథాలయంలో ఈ నెల 29న ఉదయం ఎనిమిది గంటల నుంచి డ్రాయింగ్, వ్యాసరచన, ఎలక్యూషన్, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 'సొల్యూషన్ టు ప్లాస్టిక్ పొల్యూషన్' ఇతివృత్తంగా ఈ పోటీలు ఉంటాయన్నారు. జూన్ 5న ఆర్‌కె బీచ్‌లో పర్యావరణ పరిరక్షణ కోరుతూ అవగాహన ర్యాలీ ఉంటుందని, అదే రోజు 10 గంటలకు చిల్డ్రన్ థియేటర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పి.శ్రీనివాసరావు, పిసిబి ఎఇలు మూర్తి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

చిన్నారులకు క్రీడల్లో శిక్షణ అవసరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వేసవిలో చిన్నారులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా మానసిక, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించవచ్చని ట్రయాత్రాన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చెల్లుబోయిన నాగేశ్వరరావు అన్నారు. జివిఎంసి ఆధ్వర్యంలో కొద్దిరోజులుగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శనివారం అయన పాల్గొని చిన్నారులకు క్రీడల్లో మెళకువలు నేర్పించారు.